బాన్సువాడలో.. ఉప ఎన్నిక తప్పదా?



- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై సుప్రీంకోర్టు ఆదేశాలతో రాజకీయ వర్గాల్లో చర్చ
- మూడు నెలల్లో చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఆదేశాలు
- గతంలో కాంగ్రెస్‌లో చేరిన బాన్సువాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ నిర్ణయం తీసుకోక తప్పదంటున్న రాజకీయ విశ్లేషకులు
- మరోవైపు ఉప ఎన్నికలకు సిద్ధం కావాలంటూ బీఆర్ఎస్ సంకేతాలు

కామారెడ్డి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇటీవల కీలక ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ 3 నెలల్లో చర్యలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు కీలక నిర్ణయం వెల్లడించింది. లేకుంటే సుప్రీంకోర్టు సుమోటో కింద కేసు పెట్టి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని తీర్పులో వెల్లడించింది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై వేటు తప్పదని రాజకీయ విశ్లేషకులే కాకుండా న్యాయ నిపుణులు చెబుతున్నారు. ఈ సందర్భంగా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుంటే ఆయా నియోజకవర్గాల్లో ఉప ఎన్నిక వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇదిలా ఉండగా ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల నియోజకవర్గంలో ఉప ఎన్నికలు రాబోతున్నాయంటూ ఆ పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలంటూ పిలుపునిస్తోంది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి ఉండడంతో బాన్సువాడలో ఉప ఎన్నిక వస్తుందా లేదా అనే దానిపై ఉమ్మడి జిల్లా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అయింది.

జిల్లాలో ఫిరాయింపు ఎమ్మెల్యేల్లో పోచారం శ్రీనివాస్ రెడ్డి

బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ టీఆర్ఎస్ సుప్రీంకోర్టులో కేసు వేసిన విషయం తెలిసిందే. ఈ కేసుపై సుప్రీంకోర్టు రెండు రోజుల క్రితం కీలక ఆదేశాలు ఇచ్చింది. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై 3 నెలల్లో విచారణ పూర్తి చేయాలని స్పీకర్‌ను సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అనర్హత ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు ఆయా పిటీషన్లపై సాగదీయడానికి చేసే ప్రయత్నాలను స్పీకర్ అనుమతించవద్దని సూచించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనని సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి బాన్సువాడ ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

వారిపై ఎమ్మెల్యేలపై చర్యలు తప్పవా?

బాన్సువాడ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్న పోచారం శ్రీనివాస్ రెడ్డి 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలుపొందారు. గత ఏడాది కిందట బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ హయాంలో పోచారం శ్రీనివాస్ రెడ్డి మంత్రితో పాటు స్పీకర్ పదవులను అనుభవించారు. అలాంటి పోచారం శ్రీనివాస్‌రెడ్డి బీఆర్ఎస్‌ను వదిలి కాంగ్రెస్‌లో చేరడంతో రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. పోచారం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా కొనసాగారు. అలాంటి పోచారం పార్టీ మారినప్పుడు అందరూ ఆశ్చర్యపోయారు. సీనియర్ నేతగా గతంలో వ్యవసాయశాఖ మంత్రిగా పని చేసిన అనుభవం ఉంది. దీంతో పోచారానికి గౌరవం ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారుడిగా నియమించింది. అయితే పార్టీ ఫిరాయింపులపై కోర్టు చర్యలు తీసుకోవాలన్న ఆదేశాలతో 9 మంది ఎమ్మెల్యేలతో పాటు పోచారం శ్రీనివాస్ రెడ్డిపై వేటు తప్పదా అనేది చర్చ మొదలయ్యింది.

రాజకీయవర్గాల్లో చర్చనీయాంశం

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తే బాన్సువాడలో ఉప ఎన్నిక వస్తుందని రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం అవుతోంది. న్యాయ నిపుణులు కూడా ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు తప్పదని భావిస్తున్నారు. మరోవైపు త్వరలోనే పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నిక తథ్యమని బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఉప ఎన్నికలు సీరియస్‌గా తీసుకుంటుంది. మరోవైపు బాన్సువాడలో కాంగ్రెస్ బలంగా ఉంది. దీనికి తోడు రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండడంతో ఆ పార్టీకి మరింత బలం చేకూరనుంది. అయితే ఇక్కడ కాంగ్రెస్ రెండు వర్గాలుగా విడిపోయిన నేపథ్యంలో పరిస్థితి ఎలా ఉండబోతుందని అంశంపై చర్చ నీయాంశమవుతోంది. పార్టీ ఫిరాయింపులపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే దానిపైనే రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.



ఆస్పత్రి పరిసరాలను పరిశీలిస్తున్న కలెక్టర్

40 ఏళ్లు పైబడిన వారందరు వైద్య పరీక్షలు చేయించుకోవాలి

- కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్

కామారెడ్డి టౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): నలభై ఏళ్ల పైబడిన వారందరు సాధారణ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం కామారెడ్డి జీజీహెచ్‌ను పరిశీలించారు. ముందుగా ఇటీవల సదరం గది వద్ద కూలిన భవనంపై పెచ్చులను పరిశీలించారు. బిల్డింగ్‌కు మరమ్మతులు చేయించాలని ఆస్పత్రి సుందరంగా కనబడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సదరం వైద్య పరీక్షలకు అవసరమైన పరికరాలు విద్యుత్ లైట్లు, ఫ్యాన్లు, ఫర్నీచర్ సమకూర్చాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. మధ్య వయస్సులో అనేక కారణాల వల్ల వ్యాధులకు గురయ్యే అవకాశం ఉంటుందని 40 సంవత్సరాలు పైబడిన వారందరూ చికిత్స, వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులకు నిర్వహించిన వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ నాయక్, ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, కమిషనర్ రాజేందర్‌రెడ్డి, నర్సింగ్ సూపరింటెండెంట్ సరస్వతి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

టెండర్‌లో అర్హత పొందిన వారికి కాంట్రాక్ట్ అప్పగింత

ప్రభుత్వ విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలకు కోడిగుడ్ల సరఫరాకు టెండర్ ప్రక్రియలో అర్హత పొందిన వారికి శుక్రవారం కాంట్రాక్ట్‌లను కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణీత బరువుతో కూడిన నాణ్యమైన కోడిగుడ్లను మాత్రమే సరఫరా చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డీవో వెంకటేష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి సతీష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కాలభైరవ స్వామి ఆలయంలో పూజ చేస్తున్న ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు

కాలభైరవ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు పూజలు

రామారెడ్డి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాలభైరవ స్వామి ఆలయంలో శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా సిందూర పూజలు నిర్వహించారు. ఆలయ గర్భగుడిలో ఆలయ పురోహితులు సంతతధారాభిషేకం, క్షీరాభిషేకం, సింధూర పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో బుర్ర ప్రభురాంచంద్రం గుప్తా ఎమ్మెల్యేకు శాలువా కప్పి మెమోంటో అందజేసి దేవుని చిత్ర పటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఉమలత, అధికారులు, విండో వైస్ ఛైర్మన్ అమ్ముల పశుపతి, గాయత్రి షుగర్ ఫ్యాక్టరీ ఛైర్మన్ ఇర్షాద్, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేను ప్రజా సేవకుడిని..

లింగంపేట: నేను నాయకున్ని కాదు ప్రజా సేవకున్ని అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. ఆయన పుట్టిన రోజు వేడుకలను శుక్రవారం లింగంపేట మండల కేంద్రంలో ఘనంగా ఏర్పాటు చేశారు. పోలీస్ స్టేషన్ నుంచి అంబేద్కర్ చౌరాస్తా వరకు బైక్ ర్యాలీతో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అంబేద్కర్ చౌరాస్తాలో ఏర్పాటు చేసి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలతో సంబురాల్లో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆకలిని తీరుస్తూ, వారికి నీడ కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తుందని ఆయన తెలిపారు.లింగంపేట మండలంలో రూ.2వందల కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం గ్రామ పంచాయితీ కార్యాలయంలో మండల పరిషత్తు కార్యాలయ సిబ్బంది ఏర్పాటు చేసిన కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, మైనారిటీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రఫీక్, సహకార సంఘం చైర్మన్ దేవేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత తదితరులు ఉన్నారు.



సౌత్ క్యాంపస్‌లో మాట్లాడుతున్న విద్యార్థి జేఏసీ నాయకులు

ఇంజనీరింగ్ కళాశాలను సౌత్ క్యాంపస్‌లో ప్రారంభించాలి

భిక్కనూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీకి మంజూరైనా ఇంజనీరింగ్ కళాశాలను అన్ని సౌకర్యాలు ఉన్న భిక్కనూరు సౌత్ క్యాంపస్‌లో ప్రారంభించాలని సౌత్ క్యాంపస్ పూర్వ జేఏసీ ఛైర్మన్ పి.బి. సత్యం డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన సౌత్ క్యాంపస్‌లో మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు దగ్గరలో, రోడ్డు, రైలు సౌకర్యాలతో పాటుగా కామారెడ్డి, నిజామాబాద్, సిరిసిల్ల, మెదక్, సిద్దిపేట్, సంగారెడ్డి జిల్లాలకు కూడలిగా ఉన్న సౌత్ క్యాంపస్‌లో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని అన్నారు. ఉన్నతాధికారులు సౌత్‌క్యాంపస్‌లో ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు హరికృష్ణ, శ్రీనివాస్, యోగేష్, పవన్, రాజు, పాండు, తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఎస్సీ విద్యార్థులకు అవకాశం

కామారెడ్డి రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): 2025-26 విద్యా సంవత్సరానికి గాను హైదరాబాద్‌లోని బేగంపేట్ పబ్లిక్ స్కూల్‌లో ఒకటవ తరగతిలో ఖాళీగా ఉన్న రెండు సీట్లకు ఎస్సీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దరఖాస్తు ఫారాలను కలెక్టరేట్‌లోని షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈ నెల 8వ తేది వరకు పొందవచ్చని తెలిపారు. 2018 జూన్ 1 నుంచి 2019 మే 31 మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు. కామారెడ్డి అర్బన్ ఏరియాలో రూ.2లక్షలు, రూరల్ ఏరియాలో రూ.1.50లక్షల ఆదాయం మించి ఉండరాదన్నారు. దరఖాస్తులతో కుల, ఆదాయ, నేటివిటి జిరాక్స్ కాపీలను జత చేయాలని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను 8వ తేది సాయంత్రం 5 గంటలలోపు జిల్లా షెడ్యూల్ కులాల అధికారి కార్యాలయంలో అందించాలని తెలిపారు. ఈ నెల 10న లాటరీ పద్ధతిలో ఎంపిక ఉంటుందన్నారు.

పదోన్నతుల ప్రక్రియ షురూ



- ఎస్ఏలకు జీహెచ్ఎంలుగా పదోన్నతి
- జిల్లాలో 29 మంది ఎస్ఏలకు అవకాశం
- ఎస్‌జీటీలకు స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి
- జిల్లాలో 165 మంది ఎస్‌జీటీలకు అవకాశం
- పది రోజుల్లోనే ప్రమోషన్ల ప్రక్రియ పూర్తి

కామారెడ్డి టౌన్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పదోన్నతులకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో జిల్లా విద్యాశాఖ అందుకు తగ్గట్లుగా ప్రణాళిక సిద్ధం చేసింది. ఎస్‌జీటీలు, స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్‌లు లభించనున్నాయి. జిల్లాలో దాదాపు 29 మంది ఎస్ఏలకు జీహెచ్ఎంలు (గెజిటెడ్ హెడ్ మాస్టర్‌లు)గా, 165 మంది ఎస్‌జీటీలకు ఎస్ఏలుగా ప్రమోషన్‌లు పొందనున్నట్లు విద్యాశాఖ అధికారులు పేర్కొంటున్నారు. గత సంవత్సరం జూన్‌లో రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి బదిలీలు, పదోన్నతులకు అవకాశం కల్పించింది. ఈ సంవత్సరం మరోమారు పదోన్నతులు కల్పిస్తుండడంతో ఉపాధ్యాయుల్లో ఒకింత ఆనందం నెలకొంది. పదోన్నతుల కౌన్సెలింగ్ ప్రక్రియ మొత్తం 10 రోజుల వ్యవధిలో పూర్తికానుంది.

29 మంది ఎస్ఏలు, 165 మంది ఎస్‌జీటీలకు ప్రమోషన్‌లు

జిల్లాలోని దాదాపు 29 మంది ఎస్ఏ (స్కూల్ అసిస్టెంట్)లు, 165 మంది ఎస్‌జీటీలు ప్రమోషన్‌లు పొందనున్నారు. ఎస్ఏలు గ్రేడ్-2 జీహెచ్ఎంలుగా పదోన్నతి పొందనున్నారు. మల్టీజోన్-1 లో 16 జిల్లాలు ఉండగా ఇందులో సీనియార్టీ ప్రకారం జీహెచ్ఎంలుగా పదోన్నతులు లభించనున్నాయని విద్యాశాఖాధికారులు పేర్కొంటున్నారు. గత ఏడాది కిందట పదోన్నతుల ప్రక్రియ చేపట్టినప్పుడు పలువురికి జీహెచ్ఎంలుగా పదోన్నతులు రాగా ప్రస్తుతం మరోమారు ప్రభుత్వం అవకాశం కల్పించడంతో ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఎస్‌జీటీలు ఎస్ఏలుగా ప్రమోషన్‌లు పొందేందుకు ఆ సమయంలో సీనియార్టీ నిండని వారు చాలానే ఉన్నారు. వారందరికీ ఈ పదోన్నతుల్లో అవకాశం లభించనుంది.

షెడ్యూల్ ఇలా..

ఉపాధ్యాయుల పదోన్నతులకు సంబంధించిన ఉత్తర్వులను రెండు రోజుల క్రితం రాష్ట్ర విద్యాశాఖాధికారులు వెలువరిచారు. దీంతో శనివారం నుంచి పీఎస్, ఉన్నత పాఠశాలల్లో గ్రేడ్-2 హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్ల ఖాళీలకు సంబంధించిన వివరాలను డీఈవో వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అలాగే పదోన్నతుల కోసం ఎస్ఏ, ఎస్‌టీల తాత్కాలిక సీనియార్టీ జాబితాను ప్రదర్శించేందుకు జిల్లా విద్యాశాఖధికారులు సిద్ధం చేశారు. 3న అభ్యంతరాల స్వీకరణ, 4, 5న సీనియార్టీలపై అభ్యంతరాలను పరిష్కరించి, ఆర్‌జేడీ, డీఈవో వెబ్‌సైట్‌లో ప్రదర్శించనున్నారు. 6న గ్రేడ్-2 హెచ్ఎంల పదోన్నతి కోసం ఎస్ఏలకు వెబ్ ఆప్షన్ చేసుకునే అవకాశం కల్పించనున్నారు. 7వ తేదీన ఎస్ఏలకు గ్రేడ్-2 పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తారు. 8, 9 తేదీల్లో పదోన్నతుల ఆర్డర్ వచ్చిన గ్రేడ్-2 హెచ్ఎం పేర్ల ప్రదర్శన, ఎస్‌జీటీల సీనియార్టీ జాబితాపై అభ్యంతరాల పరిష్కారం, తుది జాబితాను ప్రకటిస్తారు. 10న ఎస్‌జీటీ వెబ్, ఎడిట్ ఆప్షన్, 11న జిల్లా కలెక్టర్ ఆదేశాల అనంతరం పదోన్నతి పొందిన టీచర్లకు ఉత్తర్వుల కాపీలను విద్యాశాఖాధికారులు అందించనున్నారు.

ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

- జిల్లాలో 59 బాలురు, 9 మంది బాలికల గుర్తింపు
- 18 సంవత్సరాల లోపు పిల్లలను పనులు చేయిస్తున్న 8 మందిపై కేసు
- ఏస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి టౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతమైందని ఎస్పీ రాజేష్‌చంద్ర తెలిపారు. జూలై 1 నుంచి 31 వరకు పోలీసు, చైల్డ్ వెల్ఫేర్, లేబర్ డిపార్ట్‌మెంట్, విద్యాశాఖ తదితర శాఖలతో టీమ్‌లుగా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో 68 మంది బాల కార్మికులకు గుర్తించి సీడబ్ల్యూసీ ముందు హాజరు పరిచి ఆ పిల్లల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో బాల కార్మికులు 30 మంది, బడికి వెళ్లని పిల్లలు 38 మంది ఉన్నారన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలను పనిలో పెట్టుకున్న 8 మందిపై కేసులు నమోదు చేశామని వివరించారు. బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యత యుతంగా అందరు వ్యవహరించాలన్నారు. వీధి బాలలను ఎక్కడైన గుర్తిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

రేషన్‌కార్డుల అందజేత

బాన్సువాడ రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): బాన్సువాడ మండలంలోని సంగోజీపేట్ గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైనా రేషన్‌కార్డులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేవారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు రేషన్‌కార్డులు అందివ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం రేషన్‌కార్డులను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు గంగారాం లక్ష్మయ్య, సాయిలు, నాగభూషణం, లబ్ధిదారులు పాల్గొన్నారు.

దోమకొండలో వన మహోత్సవం

దోమకొండ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): దోమకొండ మండల కేంద్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం కార్యక్రమాన్ని శుక్రవారం ఎక్సైజ్ శాఖ దోమకొండ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మధుసూదన్‌రావు నేతృత్వంలో సిబ్బంది ఈత మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. గౌడసంఘం ప్రతినిధులు ఈత వనాల్లో విరివిగా ఈత మొక్కలను నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సరస్వతి ఆలయంలో పూజలు

కామారెడ్డి టౌన్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇల్చిపూర్ సరస్వతి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో కుంకుమార్చనలు, అమ్మవారికి అభిషేకాలు నిర్వహించగా మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. శుక్రవారం అమ్మవారి ప్రత్యేక దినం కావడంతో భక్తులు మొక్కులు తీర్చుకున్నారు.



జెండా ఊపి మహిళ బ్లూకోల్ట్ వాహనాలను ప్రారంభిస్తున్న ఎస్పీ

మహిళ బ్లూకోట్ విధులు ప్రారంభం

కామారెడ్డి టౌన్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జిల్లాలోని ఆయా పోలీసుస్టేషన్‌లో పని చేసేందుకు మహిళ బ్లూకోట్‌లను శుక్రవారం జెండా ఊపి ఎస్పీ రాజేష్ చంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి దశలో కామారెడ్డి, దేవునిపల్లి, భిక్కనూరు, బాన్సువాడ, ఎల్లారెడ్డి పోలీసు స్టేషన్‌లలో అమలు చేయనున్నట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్న నేటి తరుణంలో ఈ శక్తివనరులను పరిపూర్ణంగా వినియోగించేందుకు ఈ వినూత్న కార్యక్రమాన్ని మొదటగా కామారెడ్డి జిల్లాలోనే అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం బ్లూకోల్ట్ విధులు నిర్వహించే మహిళ పోలీసులు ముందస్తుగా స్వీయ రక్షణ పాటిస్తూ హెల్మెట్ ధరించి వాహనం జాగ్రత్తగా నడపాలని తెలిపారు. డయల్ 100కు తక్షణం స్పందించాలని, ధైర్యంగా విధులను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ నర్సింహారెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ చైతన్యరెడ్డి, కామారెడ్డి, సదాశివనగర్ సీఐలు తదితరులు పాల్గొన్నారు.



కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు విన్నవిస్తున్న దృశ్యం

భిక్కనూరులో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలి

భిక్కనూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): భిక్కనూరు రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపే విధంగా కృషి చేయడంతో పాటు భిక్కనూరు సిద్ధరామేశ్వర ఆలయ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని శుక్రవారం భిక్కనూరుకు చెందిన కౌసల్య ఫౌండేషన్ చైర్మన్ పెద్దబచ్చగారి జ్ఞానప్రకాష్‌రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ఢిల్లీలో తన కార్యాలయంలో కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన ఆయన కేంద్ర మంత్రిని శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎంతో మహిమ కలిగిన భిక్కనూరు సిద్ధరామేశ్వర ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని, భిక్కనూరు రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కోరారు. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. త్వరలోనే సిద్ధరామేశ్వర ఆలయాన్ని సందర్శిస్తానని మాటిచ్చినట్లు వివరించారు.



చుక్కాపూర్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

లక్ష్మీనర్సింహా స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

మాచారెడ్డి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్ శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి ఆలయంలో స్వాతి నక్షత్రం సందర్భంగా లోక కళ్యాణార్థం సుదర్శన నర్సింహా హోమం కార్యక్రమాన్ని 11 జంటలతో నిర్వహించారు. ముందుగా ఆలయంలో అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ శనిగరం కమలాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీధర్‌రావు, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, నిజామాబాద్, తదితర జిల్లా నుండి భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



సింగూరు నీరు విడుదల అయ్యేనా?

- నిజాంసాగర్‌లో నాలుగు టీఎంసీలకే పరిమితమైన నీటి నిల్వలు
- నిర్మాణ దశలో ఇచ్చిన ఒప్పందం అమలు అయ్యేనా?
- పాలకులపైనే రైతుల ఆశలు

7

గల్ఫ్ కార్మికులకు 'ప్రవాసీ గ్రీవెన్స్'

● నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
● గల్ఫ్ కార్మికులు, ఎన్ఆర్ఐల సమస్యలను ప్రవాసి ప్రజావాణిలో వినతిపత్రాలు ఇవ్వచ్చు



వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

సుభాష్‌నగర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): గల్ఫ్ కార్మికులకు, ఎన్ఆర్ఐలకు ఎటువంటి సమస్య వచ్చిన ప్రవాసి ప్రజావాణిలో చెప్పుకోవచ్చని గల్ఫ్ ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ సభ్యుడు, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు. హైదరాబాద్‌లోని బేగంపేట్‌లోగల ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రవాసి ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 150 మంది గల్ఫ్ బాధితులకు రూ.5లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందజేశామని తెలిపారు. మృతదేహాలను శంషాబాద్ విమానాశ్రయం నుంచి స్వగ్రామం వరకు ఉచితంగా అంబులెన్స్ ద్వారా తరలించినట్లు తెలిపారు. జిల్లాలో ఆరు ప్రాంతాల్లో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు 150 మంది గల్ఫ్ బాధితులను స్వయంగా కల్పిస్తామని తెలిపారు. గల్ఫ్ ఎన్ఆర్ఐ ప్రవాస ప్రజావాణి చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డితో గల్ఫ్ బాధితులపై సమావేశమై పలు విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో అడ్వైజరీ కమిటీ వైస్ చైర్మన్ భీమ్‌రెడ్డి, సభ్యులు నంగి దేవేందర్‌రెడ్డి, సిస్టర్ లీజీ జోసెఫ్, ఎన్ఆర్ఐలు సుధాకర్‌గౌడ్, గణేష్, అమరేందర్, లక్ష్మణ్ యాదవ్, రవీంద్రనాథ్, భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

బోధన్ మున్సిపాలిటీలో ఆరోగ్య శిబిరం



ఆరోగ్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న సబ్ కలెక్టర్

బోధన్,ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): బోధన్ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కార్మికులకు వైద్య శిబిరాన్ని మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. వైద్య శిబిరాన్ని సందర్శించిన సబ్ కలెక్టర్ వికాస్ మహతో తాను కూడా కార్మికులతో సమానంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందిస్తున్న పరీక్షలను ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి మూడు నెలలకోసారి స్వయం సహాయక సంఘం సభ్యులు, పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరాలు నిర్వహించబడతాయన్నారు. అనంతరం డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ సమత మాట్లాడుతూ 30ఏళ్లు పైబడిన మహిళలు ప్రభుత్వం ఆసుపత్రిలో స్క్రీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన వైద్య చికిత్స పొందితే రోగాలకు దూరంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాదవ్‌కృష్ణ, పాన్‌గల్లీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అంబికా, డాక్టర్ విఠల్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ రమేష్, మల్లన్న, సూపర్‌వైజర్ కిరణ్, హెచ్ఐవీ, ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్‌లు, మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ గణేష్, మెప్మా టీఎంసీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

దేగాంలో తాళం వేసిన ఇంటిలో చోరీ

ఆలూర్,ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): దేగాం గ్రామంలో కొండూర్ రాజన్న వాళ్ల సమీప బంధువులు దేగాం గ్రామంలోనే అర్ధరాత్రి మరణించడంతో వా రి ఇంటివద్దకు కొండూరు రాజన్న సొంతఇంటికి తాళం వేసి మరణించిన వారి ఇంటికి వెళ్లి ఉదయం వరకు రాలేకపోవడంతో తాళం వేసిన ఉన్న ఇంటిలో దుండగులు ప్రవేశించి వస్తువులు చెల్లాచెదురుగా పడవేసి ఉన్నా యి. బీరువాలో ఉన్నటువంటి రెండు లక్షల నగదు, నాలుగున్నర తులాల బంగారం, ఇరవై తులాల వెండి అపహరణకు గురైంది. కొండూరు రాజన్న ఫిర్యాదుతో పోలీస్‌లు ఇంటివద్దకు చేరుకుని దొంగతనం జరిగిన ఇంటిని పరిశీలించారు. పోలీస్‌లు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లుగా తెలిపారు.

సంగంలో యాచకుడి మృతి

బోధన్,ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): బోధన్ మండలంలోని సంగం గ్రామంలో శుక్రవారం గుర్తు తెలియని యాచకుడి శవం లభ్యమైందని బోధన్ రూరల్ ఎస్ఐ మచ్చేందర్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సుమారు 60సంవత్సరాల పైబడిన యాచకుడు శుక్రవారం మృతి చెందడంతో బోధన్ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో భద్రపర్చామన్నారు. యాచకుడి తాలూకు ఎవరైనా ఉంటూ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

ఢిల్లీ పోలీసుల పేరుతో బంగారం చోరీ

ముప్కాల్,ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి):బైక్‌పై వెళుతున్న ఇద్దరిని అడ్డుకొని ఢిల్లీ పోలీసుల పేరుతో బంగారం చోరీ చేసిన ఘటన నిజామాబాద్ జిల్లా ముప్కాల్ మండలంలోని బాల్కొండ శివారులో శుక్రవారం చోటు చేసుకుం ది. ఎస్ఐ శైలేందర్ వివరాల ప్రకారం..ముప్కాల్ గ్రామానికి చెందిన లింగపురపు గంగారెడ్డి తన అత్తమ్మ అయిన కొప్పెల లింగవ్వతో కలిసి ద్విచక్ర వాహనంపై పెర్కిట్‌లోని వెంకటేశ్వర ఫంక్షన్ హాలులో జరిగే వివాహానికి వెళుతున్నారు. బాల్కొండ శివారులో 44వ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వ్యక్తులు వెనుక నుంచి బుల్లెట్ వాహనంపై వచ్చి తాము ఢిల్లీ పోలీసులమని చెప్పివారిని ఆపారు. దొంగతనాలు జరుగుతున్నాయని, మెడలో ఉన్న బంగారం తీసి పర్సులో పెట్టుకోమని చెప్పారు. కొప్పెల లింగవ్వ వారి మాటలు విని బంగారాన్ని పర్సులో పెట్టుకోగా.. వీరి దృష్టిని మరల్చి ఏడు తులాల బంగారాన్ని ఎత్తుకెళ్లారు. బాధిత మహిళ లింగవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

బీర్కూర్‌లో రెండు ఇళ్లలో చోరీ

బీర్కూర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలో గురు వారం రాత్రి రెండు ఇళ్లల్లో చోరీ జరిగింది. ఈ ఘటనలో 20 తులాల వెండి, అర తులం బంగారు నగలు, 15 వేల నగదు చోరికి గురైనట్లు బాధితులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని రంగాజీ నగర్ కాలానికి చెందిన విజయ లక్ష్మి ప్రభుత్వ టీచర్‌గా విధులు నిర్వహిస్తుంది. గత నెల 24వ తేదీన ఆమె కుటుంబ సభ్యులతో కలిసి తమిళనాడు వెళ్లింది. గురువారం రాత్రి దొంగలు విజయలక్ష్మి పక్కనున్న ఇళ్లకు గడియ పెట్టారు. అనంతరం విజయలక్ష్మి ఇంటి తాళం పగల గొట్టి ఇంట్లోకి ప్రవేశించారు. ఇంట్లో మూడు బీరువాలు పగల గొట్టి అర తులం బంగారం, 20 తులాల వెండినగలు, ఐదు వేల నగదు దోచుకుపోయారు. ఇంటి పక్క వాళ్ళు శుక్రవారం ఉదయం తలుపు తీయడానికి ప్రయత్నించారు. బయట గడియ పెట్టినట్లు తెలుసుకుని ఇంటి యజమానికి ఫోన్ చేశారు. అనంతరం ఇంటి ఓనర్ వచ్చి తలుపులు తీశాడు. అలాగే ఇదే కాలనీ లో అంజమ్మ అనే మహిళ గత కొన్ని రోజుల క్రితం హైదారాబాద్‌కు వెళ్ళింది. ఆమె ఇంట్లో కూడా దొంగతనం జరిగింది. అంజమ్మ అత్తమ్మ పక్క గదిలో పడుకోగా బయట నుండి దొంగలు గడియ పెట్టారు. అనంతరం అంజమ్మ ఇంటి తాళం పగల గొట్టి 10 వేల నగదు ఎత్తుకు పోయారని అంజమ్మ తెలిపింది. అంజమ్మ శుక్రవారం ఇంటికి చేరుకుంది. అయితే విజయ లక్ష్మి తమిళనాడు నుండి ఇంకా రాలేదు. ఇంకా ఏమేం పోయాయి అనే పూర్తి వివరాలు తెలియలేదు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

మీనాక్షి రాకతోనైనా విభేదాలు వీడేనా..?

నిజామాబాద్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతిప్రతినిధి): జిల్లాలో ఐదు నియోజకవర్గాలు ఉండగా అంతర్గత విభేదాలతో గత అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం రెండు సెగ్మెంట్లలోనే కాంగ్రెస్‌పార్టీ గెలుపొందింది.ఆతర్వాత జరిగిన పార్ల మెంట్‌ఎన్నికల్లో హస్తం పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా ఓటమి తప్పలేదు. ఇటీవల జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీ ఓటమిపాలైంది. ఉమ్మడి జిల్లాకు సంబంధించి బాల్కొండ, బాన్సువాడ, నిజామా బాద్ అర్బన్ నియోజకవర్గాల్లో అంతర్గత విభేదాలు పార్టీకి నష్టం చేకూరుస్తున్నాయి. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల నాటికైనా జిల్లానేతల్లో సఖ్యత వచ్చి పార్టీని గెలుపు బాట లో నడిపిస్తారో లేదోనని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. ఇద్దరు శాసనసభ్యులు ఉన్నచోట పెద్దగా ఇబ్బందులు ఏమీ లేకపోగా నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు ఉన్న చోట మాత్రం పార్టీలో విభేదాలు ఉన్నట్లు తెలుస్తోంది.

● మూడు నియోజకవర్గాల్లో సఖ్యత లేమి

గతంలో ఉమ్మడి జిల్లాలో 9అసెంబ్లీ స్థానాలను, 2 పార్లమెంట్ స్థానాలను గెలుచుకున్న చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ 2014 తెలంగాణ ఏర్పాటు తర్వాత జిల్లాలో క్రమంగా తన పట్టును కోల్పోయింది. 2014, 2019 ఎన్ని కల్లో ఒక్క అసెంబ్లీ స్థానాన్ని కూడా గెలుచుకోని కాంగ్రెస్ పార్టీ, 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్క అడుగు ముందుకేసి 2అసెంబ్లీ స్థానాలను మాత్రమే గెలుచు కుం ది. అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లను ఆశించిన వారు ఆ ఎన్ని కల్లో ప్రభావితంగా పనిచేయకపోవడంతో మిగతా స్థానాల్లో ఓటమిపాలైంది. ఆ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలైన వారుప్రస్తుతం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లుగా కొనసాగుతున్నారు. ఆర్మూర్ నియోజకవర్గానికి వినయ్‌రెడ్డి, బాల్కొండ నియోజకవర్గానికి సునీల్‌రెడ్డి, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి షబ్బీర్‌అలీ,బాన్సువాడ నియోజకవర్గానికి ఏనుగు రవీందర్‌రెడ్డి ఇన్‌చార్జ్‌లుగా ఉన్నారు.బా ల్కొండ నియోజకవర్గానికి సునీల్‌రెడ్డి ఇన్‌చార్జ్‌గా ఉండగా రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక ఆ నియోజకవర్గం నుంచి ముగ్గురికి రాష్ట్రస్థాయి చైర్మన్ పదవులు ఇచ్చారు.ఈరవత్రి అనిల్, మానాల మోహన్‌రెడ్డిలు ఒక్కటిగా ఉండి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సునీల్‌రెడ్డితో విభేదిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్నికల్లో తనకు సహకరించలేదని సునీల్‌రెడ్డి చెబుతుండగా నియోజకవర్గంలో పట్టుకోసం మానాలమోహన్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఇటీవల ప్రశాంత్‌రెడ్డిఇంటిపై జరిగిన దాడి, వేల్పూర్ కసువిప్పు కార్యక్రమంకూడా పోటాపోటీగా నిర్వహించిన కార్యక్రమాలే కావడం గమనార్హం. బాన్సువాడ నియోజకవర్గంలోనూఎన్నికలప్పుడు అభ్యర్థిగా పోటీ చేసిన ఏనుగు రవీందర్‌రెడ్డి, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్‌పార్టీకి పోచారంశ్రీనివాస్‌రెడ్డి చేరడం ఆ నియోజకవర్గంలో నేతల మధ్య అంతర్గతంగా ఇప్పటికీ విభేదాలుకొనసాగుతున్నాయి.అర్బన్‌లోనూ ఇటీవల జరిగిన పరిణామాలు పీసీసీఅధ్యక్షుడు,షబ్బీర్‌అలీల మధ్యసఖ్యత లేనట్లు సంకేతాలు వెళుతున్నాయి.నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా నియోజకవర్గంలో షబ్బీర్‌అలీ విస్తృతంగా పర్యటిస్తుండగా గతంలో ఈనియోజకవర్గం నుంచిపోటీచేసిన మహేష్ కుమార్‌గౌడ్‌కు సైతం అనుచరులు ఉన్నారు. ఇటీవల అనుచరుల మధ్యకోల్డ్‌వార్ తారస్థాయికి చేరి పోలీస్ స్టేషన్ వరకు పంచాయితీ వెళ్లడం జిల్లాలో చర్చనీయాంశమైంది.

● మీనాక్షి రాకతోనైనా పరిస్థితి మారేనా..

రాష్ట్రంలో అధికారంలో ఉన్న జిల్లాలో మాత్రం కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అంతా ఆశాజనకంగా లేదు. పార్లమెంట్ స్థానాన్ని గెలుచుకోవడంతో పాటు ఇటీవల పట్టభద్రుల,ఉపాధ్యాయుల ఎమ్మెల్సీలను గెలుచుకొని బీజేపీ బలంగా మారుతున్న సమయంలో కాంగ్రెస్ పార్టీలో ఉన్న అంతర్గత విభేదాలు రాబోయే స్థానిక సంస్థల ఎన్ని కల్లో పార్టీకి నష్టంకలిగించే అవకాశాలు ఉన్నాయి. అసెం బ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అంతర్గత కొట్లాటలతోనే జిల్లా లో పార్టీ ఆశించిన స్థానాలు గెలవలేదని, పరిస్థితి ఇలానే కొనసాగితే రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ఆశాభంగం తప్పదని విశ్లేషకులు చెబుతున్నారు. స్వయంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్‌జిల్లాకు రానుండటంతో అంత ర్గత పోరుపై దృష్టి పెట్టి వాటిని పరిష్కరించాలని పార్టీ శ్రేణులు కోరుతున్నారు.

▸ నేడు జిల్లాకు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్, పీసీసీ చీఫ్ రాక
▸ సాయంత్రం 5గంటలకు ఆలూరు నుంచి ప్రారంభం కానున్న జనహిత పాదయాత్ర
▸ 3వ తేదీన శ్రమదానం, ఉమ్మడి జిల్లా కార్యకర్తలతో సమావేశం

నేడు జిల్లాకు మీనాక్షి నటరాజన్,మహేష్‌కుమార్‌గౌడ్‌ల రాక..

జనహిత పాదయాత్ర మొదటి విడతలో భాగంగా శనివారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ జిల్లాకు రానున్నారు. ఈ మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అన్ని ఏర్పాట్లు చేసింది. ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆలూర్ నుంచి ఇస్సపల్లి, దగ్గుపల్లి మీదుగా ఆర్మూర్ పాత బస్టాండ్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నారు. సాయంత్రం 5గంటలకు పాదయాత్ర ప్రారంభం కానుంది. అనంతరం ఆర్మూర్‌లోని పాత బస్టాండ్ వద్ద రోడ్‌షో బహిరంగ సభలో మీనాక్షి నటరాజన్‌తో పాటు మహేష్‌కుమార్‌గౌడ్, జిల్లాకు చెందిన ముఖ్య నేతలు మాట్లాడనున్నారు. అనంతరం ఆర్మూర్‌లోని సీ-కన్వెన్షన్‌లో బస చేయనున్నారు.పాదయాత్రకు సంబంధించిన రూట్ మ్యాప్‌ను శుక్రవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వినయ్‌రెడ్డి, ఇతర నేతలు పరిశీలించారు. ఆదివారం ఆర్మూర్ టౌన్‌లోని గోల్‌బంగ్లా ప్రాంతంలో శ్రమదాన కార్యక్రమం ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు నిర్వహించనున్నారు. అనంతరం జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ వద్ద గల పీవీఆర్ గార్డెన్‌లో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులతో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి, పీసీసీ అధ్యక్షుడు సమావేశం నిర్వహించనున్నారు. ఈమేరకు ఏర్పాట్లను పూర్తి చేశారు. పెద్దసంఖ్యలో పార్టీశ్రేణులు పాదయాత్రలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

లక్ష్మారెడ్డి సేవలు గొప్పవి

● మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి



లక్ష్మణ్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ స్పీకర్

సుభాష్‌నగర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): తన ఉద్యోగ జీవితంలో పాతూరి లక్ష్మారెడ్డి చేసిన సేవలు గొప్పవని ప్రభుత్వ సలహాదారుడు, బాన్సువాడ ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పంచాయతీ అధికారిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన లక్ష్మారెడ్డి ఆత్మీయ సన్మాన కార్యక్రమం శుక్రవారం నగర శివారులోని బీఎల్ఎన్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తన వ్యక్తిగత సహాయకుడిగా పనిచేసిన లక్ష్మారెడ్డి కరోనా సమయంలో ఎంతో మంది ప్రాణాలను కాపాడారని అన్నారు. ఉద్యోగ జీవితంలో సౌమ్యుడిగా అంచెలంచెలుగా ఎదిగిన లక్ష్మారెడ్డి సేవలు కొనియాడారు. ప్రజాప్రతినిధులకు వ్యక్తిగత సహాయకులు చెడ్డపేరు తెస్తున్న ప్రస్తుత తరుణంలో లక్ష్మారెడ్డి తన ఖ్యాతిని మరింత పెంచేలా పనిచేశారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ బాల్‌రాజు, నుడా చైర్మన్ కేశవేణు, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, పోచారం సురేందర్‌రెడ్డి, డీఆర్‌డీవో పీడీ సాయాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు వ్యవసాయ కళాశాల మంజూరు చేయాలి

● రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్



గడుగు గంగాధర్

నిజామాబాద్,ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాకు వ్యవసాయ కళాశాల మంజూరు చేయాలని రాష్ట్రవ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ సీఎం రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. జిల్లాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేయడంపై ఆయనసీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా గతం లో జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు జిల్లాకు వ్యవసాయ కళాశాల మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. జిల్లాలో వ్యవసాయ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు మహారాష్ట్ర, కర్నాటక వెళ్తున్నారని జిల్లాకు వ్యవసాయ కళాశాల మంజూరు చేయడం వల్ల ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల విద్యార్థులకు లాభం చేకూరుతుందని ఆయన అన్నారు.

ఆలూర్‌లో పాదయాత్ర ఏర్పాట్లను పరిశీలన



పాదయాత్ర ప్రారంభ స్థలాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆర్మూర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఆలూర్ మండల కేంద్రం నుంచి శనివా రం ప్రారంభం కానున్న రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి, మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ పాదయాత్ర ఏర్పాట్లను ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్,ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి పరిశీలించారు. ఆలూర్ గాంధీ విగ్రహం నుంచి పాదయాత్ర ప్రారంభం అవుతుందని పాదయాత్ర గగుపల్లి, ఇస్సాపల్లి మీదుగా ఆర్మూర్ పట్టణంలోని పాత బస్టాండ్ కు చేరుకోనుంది. పాదయాత్ర నిర్వహించే గ్రామాలు, ఆర్మూర్ పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాం తాన్ని వీరు పరిశీలించారు. అనంతరం ఆర్మూర్‌లో డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, నియోజకవర్గ ఇన్‌చార్జి వినయ్‌రెడ్డి, పాద యాత్ర, ఆదివారం జరుగనున్నా శ్రమదానం కార్యక్రమాలపైముఖ్యనాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఆర్యకర్తలు పాల్గొన్నారు.

సహకార సంఘాలకు డివిడెంట్ విడుదల



పుష్పగుచ్ఛం అందజేస్తున్న సహకార సంఘ సభ్యులు

సుభాష్‌నగర్,ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా సహకార బ్యాంకు ద్వారా సహకార సంఘాలకు డెవిడెంట్ ప్రకటించి నందుకు ఉమ్మడి జిల్లాల సహకార బ్యాంకు అధ్యక్షుడు రమేష్ రెడ్డి నిసహకార సంఘాల యూ నియన్ నాయకులు ఘనంగా సన్మానించారు.జిల్లా కేంద్రంలోని డీసీసీబీ బ్యాంకు కార్యాలయంలో పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మా నించారు. ఈసందర్భంగా రమేష్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా సహకార వ్యవస్థకు పూర్వవైభవం రానుందని తెలిపారు. సహకార వ్యవస్థ అభివృద్ధికి అంకిత భావంతో సేవలు అంది స్తూ బ్యాంకును వెన్నుతట్టుతూ ఉద్యోగు లను ప్రోత్సహి స్తూ అభివృద్ధి పథంలో ముందుకు నడి పిస్తున్న అందరికి కృతజ్ఞతలు తెలిపారు. పది సంవత్సరాల్లో ఎన్నడులేని విధంగా సహకార సంఘాలకు డివిడెంట్ ప్రకటించారని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షుడు చంద్ర శేఖర్‌రెడ్డి, డైరెక్టర్ లింగయ్య, రమేష్ పటేల్, బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహణ అధి కారి నాగభూషణం వందే, తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో రైతు బలవన్మరణం

జక్రాన్‌పల్లి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మనస్తాపంతో ఈనెల 16వ తేదీన పురుగుల మందు తాగిని ఓ రైతు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందాడు. తన భూమిని వేరే వారి పేరిట రిజిస్ట్రేషన్ చేయించడంతో మనస్తాపం చెందిన చెంది జక్రాన్‌పల్లి మండలం అర్గుల్ గ్రామానికి చెందిన రైతు ధ్యాగ రవి(36) పురుగుల మందు తాగినట్లు ఎస్ఐ ఎండి మాలిక్ రెహ్మాన్ తెలిపారు. రవిని చికిత్స నిమిత్తం ఆర్మూర్ లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ శుక్రవారం రవి మృతి చెందాలని తెలిపారు. రవి తల్లి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతుడికి భార్య మంజుల, కొడుకు ధీరాజ్ ఉన్నారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి

పల్వంచ, ఆగస్టు 01(ఆంధ్రజ్యోతి): అతివేగంలో వెళ్తున్న వాహనం ఢీకొన్న ప్రమాదంలో పల్వంచ మర్రి వద్ద ఒక వ్యక్తి మృతిచెందారు. పల్వంచ మండలకేంద్రానికి చెందిన కోరే లక్ష్మణ్(42) గురువారం రాత్రి తన వ్యవసాయ బావి వద్దకు వెళ్తుండగా గుర్తుతెలియని వామానం ఢీకొనడంతో తీవ్రగాయాలతో ఆయన అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య లచ్చవ్వ, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి జిల్లా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

కోటగిరి,ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): మహిళతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు కోటగిరి ఎస్ఐ సునీల్ తెలిపారు. కోటగిరి మండల కేంద్రానికి ఓ మహిళ ఇంటికి అడ్కాస్‌పల్లి గ్రామానికి చెందిన బామిని అమూల్ అనే వ్యక్తి భిక్షాటన కోసం వచ్చాడు. భిక్షాటన కోసం వచ్చిన వ్యక్తి మహిళ చేయి పట్టుకుని అసభ్యంగా ప్రవర్తించడంతో సదరు మహిళ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోటగిరి ఎస్ఐ తెలిపారు.

బ్రాంచ్ పోస్టుమాస్టర్ పై ఫిర్యాదు

మద్నూర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెద్దతడుగూర్, ఆవల్‌గావ్, ఖరగ్ గ్రామ బ్రాంచ్ పోస్టుమాస్టర్ పై మద్నూర్ పోస్టుమాస్టర్‌కు ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఆయా గ్రామస్తులు మద్నూర్ పోస్టు ఆఫీస్‌కు చేరుకొని తమ గ్రామ బ్రాంచ్ పోస్టు మాస్టర్‌సకాలంలో పింఛన్లు పంపిణీ చేయడం లేదని, అత్యవసర పోస్టులు గ్రామాల్లో పంచడం లేదంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో పలుసార్లు ఆయనపై ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు. మూడు గ్రామాలకు సంబంధించిన పోస్టల్ బట్వాడా బీపీఎం చేయాల్సి ఉండగా గ్రామస్తులకు వచ్చిన ఉత్తరాలు, ఏటీఎం కార్డులు డ్రైవింగ్ లైసెన్సులు తమ వద్దే ఉంచుకుంటున్నారని పోస్టు వచ్చిన వారికి ఇవ్వకపోవడంతో సకాలంలో ఇంటర్వ్యూలకు హాజరుకాకపోగా పలువురు ఉద్యోగస్తుల కోల్పోయారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పింఛన్లు సైతం కొందరికి ఇస్తూ మరికొందరికి పై నుంచి రావడం లేదంటూ మభ్యపెడుతూ డబ్బులను వాడుకుంటున్నాడని ఆయా గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. బీపీఎంను మార్చివేసి కొత్తవారికి అప్పజెప్పాలని కోరారు.

సైబర్‌క్రైమ్‌పై ప్రజలకు అవగాహన

రెంజల్,ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): మండలంలోని కూనేపల్లి గ్రామంలో ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఏపీకే ఫైల్స్ వస్తే ఓపెన్ చేయవద్దని, ప్రభుత్వ పథకాలు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం సెల్‌ఫోన్‌కు మెసేజ్ వచ్చిందని ఓటీపీలు ఎవరికి కూడా చెప్పవద్దని అన్నారు. సైబర్ నేరాలు అధికం అవుతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవైనా మోసపూరిత కాల్స్ వెంటనే పోలీసులను సంప్రదించాలని ఆయన అన్నారు. అయన వెంట ఏఎస్ఐ గంగాప్రసాద్, పోలీసు సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలు సమయానికి మొక్కలు అందించాలి

సాలూర,ఆగస్టు1(ఆంధ్రజ్యోతి):రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటుతున్న నేపథ్యంలో నర్సరీలు సకాలంలో మొక్కలు అందించాలని సాలూర ఎంపీడీవో శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సాలూర మండల కేంద్రంలోని కొప్పర్తి క్యాంప్ గ్రామంలో గల నర్సరీతో పాటు పలు నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీ నిర్వాహకులకు, క్షేత్ర సహాయకులకు పలు సూచనలు అందించారు. ప్రభుత్వ నిబంధనలను అనుసరిస్తూ మొక్కలను అందించాలన్నారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహాయకులు మల్లేష్, సిబ్బంది తదితరులున్నారు.

వర్షాకాలం వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

ఆర్మూర్ , ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో సోకే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ రమేష్ అన్నారు. మండలంలోని అంకాపూర్‌లో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో హాజరై ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి సాయన్న, ఆశ వర్కర్‌లు అనిత, జ్యోతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'ప్రజలకు స్వచ్ఛమైన కల్లు అందించాలి'

కోటగిరి,ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): గ్రామాలలో కల్తీకల్లును నివారించి ప్రజలకు స్వచ్ఛమైన కల్లు అందించాలని బోధన్ ఎక్సైజ్ శాఖ సీఐ భాస్కర్ పేర్కొన్నారు. మండలంలోని రాంపూర్ శివారులోని ఈత వనంలో శుక్రవారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో గంగారాం, గీత పనివారాల సంఘం రాష్ట్ర కార్యదర్శి విఠల్ గౌడ్, గౌడ సంఘం నాయకులు శంకర్ గౌడ్; శ్రీధర్ గౌడ్; సాయిబాబా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మీనాక్షి పాదయాత్రను విజయవంతం చేయాలి

ఆర్మూర్ , ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ పాదయాత్రను విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి కోరారు. శుక్రవారం ఆర్మూర్ మండలంలోని పిప్రి, పత్తేపూర్, మంథని, సుర్బిర్యాల్ గ్రామాలలో పర్యటించి గ్రామ బూత్ కమిటీ అధ్యక్షులతో, కాంగ్రెస్ నాయకులతో చర్చలు జరిపి పాదయాత్రకు పెద్దఎత్తున జనాన్ని సమీకరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ ఇస్సాపల్లి జీవన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్, మహేందర్ , నవీన్ తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ రీవాల్యూయేషన్ నోటిఫికేషన్ విడుదల

డిచ్‌పల్లి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాళ్లకు డిగ్రీ సీబీసీఎస్ 2,4,6 వ సెమిస్టర్ , 1,3,5 బ్యాక్ లగ్ సెమిస్టర్ పరక్షలు మే 2025 కు సంబంధించిన రివాల్యూయేషన్ కు దరఖాస్తుల సమర్పన కు ఆగస్టు 5 వరకు పొడిగించినట్లు పరీక్షల నియంత్రణాధికారి ప్రొ.సంపత్ కుమార్ తెలిపారు. దరఖాస్తులను ర్యాండమ్ మార్కుల కాపీతో అందజేయాలని రివాల్యూయేషన్ కు 600రూ. దరఖాస్తు ఫారానికి 25రూ. చెల్లించాలని అన్నారు.

అన్నాబావుసాఠే అడుగు జాడల్లో నడవాలి

కోటగిరి,ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): అన్నబావుసాఠే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి పోచీరాం పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం అన్నబాహుసాటే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, సాయిలు, విజయ్, లాలయ్య, శంకర్, యాదవ్, గంగారాం తదితరులు పాల్గొన్నారు.

సుభాష్‌నగర్ : జిల్లా కేంద్రంలోని చంద్రశేఖర్ కాలనీ బైపాస్ రోడ్‌లోగల మాదిగ జేఏసీ అధ్యక్షుడు బరికుంట శ్రీనివాస్ ఆధ్వర్యంలో అన్న బాహుసాటే జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ మాట్లాడుతూ దళితులు బలహీన వర్గాలు కార్మికుల కోసం పోరాటాలు చేస్తూ తన సాహిత్యంతో ప్రజలను నిరంతరం చైతన్యం చేశారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బరికుంట శ్రీనివాస్, గంగాధర్ గైక్వాడ్, సాయిలు, బట్టు వేణు, సాయికాంబ్లె, శంకర్, కేశవ్ గైక్వాడ్, గణేష్, గంగారాం, పాండురంగ్ తదితరులు పాల్గొన్నారు.

కాల్పోల్‌ను సందర్శించిన ప్రత్యేక అధికారి

మోపాల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాల్పోల్ తండాలో గిరిజనులు జ్వరాలతో బాధపడుతున్న వారిని శుక్రవారం మండల ప్రత్యేక అధికారి గోవింద్‌రావు, ఎంపీడీవో రాములు నాయక్, మండల స్థాయి అధికారులు తాండాను సందర్శించి బాధితులను పరామర్శించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గిరిజనులకు సూచించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది మరికొన్నిరోజుల పాటు క్యాంప్‌ను కొనసాగించాలని సూచించారు. వీరి వెంట మండల, గ్రామస్థాయి అధికారులు ఉన్నారు.

బేటీ బచావో, బేటీ పడావో పై అవగాహన

సుభాష్‌నగర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఆడపిల్లలకు ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు బాలికలు ఎప్పుడూ సన్నద్ధతతో ఉండాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రసూల్‌బీ అన్నారు. జిల్లాలోని పలు పాఠశాలల్లో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంపై శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమానికి సీడీపీవో సౌందర్య, జ్యోతి, సూపర్‌వైజర్ ప్రియ, వరలక్ష్మి, సుజాత, లహరి, ఎక్సైజ్ ఎస్సై రవి, స్వప్న, సౌమ్య,

చిరుత సంచారం

నవీపేట,ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): మండలంలోని సిరన్‌పల్లి శివారులో గురువారం రాత్రి చిరుత పులి సంచరించిందని స్థానికులు తెలిపారు. స్థానిక మామిడి తోట సమీపంలో చిరుత పులి కనిపించిందని గ్రామస్థులు పేర్కొన్నారు. గత వారం రోజులుగా చిరుత పులి ఇదే ప్రాంతంతో సంచరిస్తుందని అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి బోనును ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరారు. రాత్రి సమయంలో పొలాలకు వెళ్లడం భయంగా ఉందని వారు వివరించారు.

అంగన్‌వాడీలో విచారణ

● ప్రైవేటు వ్యక్తిపై కేసు

ఎడపల్లి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి):మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం నుంచి బియ్యం, పాలు, బాలామృతం అక్ర మంగా తరలించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ విషయంపై శుక్రవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చి చేపట్టిన విచారణ చేపట్టారు. లబ్ధిదారులైన గర్భిణులు, బాలింతల నుంచి వివరాలు సేకరించారు. విచారణ చేపట్టిన వారిలో బోధన్, పోతంగల్, ఎడపల్లి సూపర్‌వైజర్లు నందిని, ఆసియా, గోపిక, విజయరాణి తదితరులు ఉన్నారు. కాగా అసలు అక్రమాలకు పాల్పడిన అసలు వ్యక్తిపై చర్యలు లేకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నానే విమర్శలు వస్తున్నాయి.

బేకరీలకు జరిమానా

భీమ్‌గల్ ,ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): పట్టణ కేంద్రంలోని పలు బేకరీలకు మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ జరిమానాలు విధించారు.ఈమేరకు శుక్రవారం బేకరీలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా శుభ్రత నిబంధనలు పాటించని యజమానులకు 2000 రూపాయల జరిమానా విధించారు. బేకరీ, హోటళ్లలో పరిశుభ్రత పాటించి నాణ్యమైన వస్తువులను విక్రయించాలని ఈ సందర్భంగా కమిషనర్ తెలియజేశారు.

నిధుల మంజూరు

నవీపేట,ఆగస్టు1(ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనుల కోసం నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ నిధులు మంజూరు చేశారని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్ తెలిపారు. ఈ నిధులు మంజూరు చేయడానికి కృషి చేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాష్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు సరిన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

సింగూరు నీరు విడుదలయ్యేనా?


సింగూరు ప్రాజెక్టులో 19 టీఎంసీల నీళ్లు ఉన్న దృశ్యం

- నిజాంసాగర్‌లో నాలుగు టీఎంసీలకే పరిమితమైన నీటిని నిల్వలు
- నిర్మాణ దశలో ఇచ్చిన ఒప్పందం అమలయ్యేనా?
- పాలకులపైనే రైతుల ఆశలు

నిజాంసాగర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): లక్షలాది ఎకరాలకు సాగు నీరందించే నిజాంసాగర్ ప్రాజెక్టుకు సింగూరు నీరు విడుదలకు పాలకులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేనా అని రైతులు ప్రశ్నిస్తున్నారు. సింగూరు నిర్మాణ దశలోనే అప్పటి పాలకులు సింగూరు ప్రాజెక్టును నిజాంసాగర్ ప్రాజెక్టు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా నిర్మాణం పూర్తి చేశారు. 1979లో నిర్మాణ పనులు చేపట్టి 1989లో జాతికి అంకితం చేశారు. ఈప్రాజెక్టును మంజీరా నదిపై నిర్మాణం బట్టి సింగూరు ప్రాజెక్టు 29 టీఎంసీల నీటి సామర్థ్యం నిలువ చేస్తూ ఈ ప్రాజెక్టు నుంచి జంట నగరాలకు సాగునీటి అవసరాలు తీర్చడంతో పాటు నిజాంసాగర్ ప్రాజెక్టుకు నిజామాబాద్ జిల్లాల రైతాంగం అవసరం కోసం ప్రతియేటా 8 టీఎంసీల నీటిని విడుదల చేసేందుకు అప్పట్లో పాలకులు ఒప్పందం కుదురించారు. కాలక్రమేనా ప్రభుత్వాలు, పాలకులు నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తూ ఉండటంతోనే సింగూరు జలాలు, నిజాంసాగర్‌కు విడుదల కాకపోయాయి. ఒప్పందం ప్రకారం విడుదల చేయాల్సిన నీరు అంతంత మాత్రంగానే విడుదల చేస్తూ పోయేవారు, నిజాంసాగర్ ప్రాజెక్టుకు మంజీరా నది వెంట వరద నీరు రాకపోవడంతో నిజాంసాగర్ ప్రాజెక్టు కష్టాలు మొదలయ్యాయి. నిజాంసాగర్ ప్రాజెక్టుకు పూర్వ వైభవం తెచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నిజాంసాగర్ నీటిని నింపేందుకు భారీ ప్రాజెక్టును నిర్మాణం చేశారు. మూడేళ్ల కిందట నిజాంసాగర్ ప్రాజెక్టులోనికి కేవలం కాళేశ్వరం నుంచి 1.5 టీఎంసీల నీరు మాత్రమే విడుదల చేయగలిగారు. మూడు సంవత్సరాల నుంచి కాళేశ్వరం నీరు నిజాంసాగర్‌లోనికి ఊసే లేకుండా పోయింది. ఏడాది వర్షాభావ పరిస్థితి అనుకూలంగా లేకపోవడంతో నిజాంసాగర్ మంజీరా నదిల నుంచి వరద నీరు కరువైపోయింది. ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టులో నీటి సామర్థ్యం 1405.00 అడుగులకు గాను 1391.00 సామర్థం కలిగి ఉంది. ప్రాజెక్టులో 4.642 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వర్షాకాలం వర్షాలు కురియకపోవడంతో నమ్ముకున్న రైతాంగానికి నిరాశ చెందుతున్నారు. సింగూరు ప్రాజెక్టులో 523.600 మీటర్లకు గాను 521.610 మీటర్ల నీటి సా మర్థ్యం కలిగి ఉంది. ఆ ప్రాజెక్టు ప్రస్తుతం 19.917 టీఎంసీలుగా నిజాంసాగర్ ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకునేందుకు సింగూరు ప్రాజెక్టు నుంచి ప్రభుత్వం విడుదల చేయాల్సిన నీటిని విడుదల చేసి నిజాంసాగర్ రైతన్న ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


నిజాంసాగర్ ప్రాజెక్టులో నాలుగు టీఎంసీల నిల్వ ఉన్న దృశ్యం

మీడియాకు సమాచారం లీక్ చేసిన ముస్తేదార్ ఎవరూ?

● ఆరా తీసిన ఎక్సైజ్ అధికారులు

జుక్కల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలో వివిధ గ్రామాల్లో కొన్ని రోజులు కల్లు విక్రయాలు జరుపవద్దని బిచ్కుంద ఎక్సైజ్ శాఖ అధికారులు నోటి మాటతో ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఆంధ్రజ్యోతి ఎడిషన్‌లో కల్లు విక్రయాలు జరపొద్దు అనే వార్త కథనం ప్రచురించడంతో బిచ్కుంద ఎక్సైజ్ శాఖ అధికారులు మీడియాకు సమాచారం ఇచ్చిన ముస్తేదర్ ఎవరు అనే కోణంలో ఆరా తీసిశారు. కృత్రిమ కల్లు విక్రయించే ముస్తేదారులపై కేసులు నమోదు కాకుండా తమ శాఖ అధికారులు చూస్తే ముస్తేదారులు మీడియాకు లీక్ చేయడం ఎంతవరకు సమంజసమని అధికారులు అంతర్గత ఆలోచనలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వం డ్రగ్స్ మత్తు పదార్థాలపై ఉక్కు పాదం మోపాలని ముఖ్యమంత్రి ఉన్నత అధికారులు సమీక్ష సమావేశంలో పలుమార్లు పేర్కొన్నారు. చేసేదేంలేక ముస్తేదారులు కృత్రిమ కల్లు ఉత్పత్తి చేసి కల్లు ప్రియులకు విక్రయించే అలవాటు ముస్తేదారులకు ఉంది. కల్లు ప్రియులు మత్తు పదార్థాలతో ఉత్పత్తి కల్లు కల్లు తాగుతూ అనారోగ్యానికి గురైన ఘటనలు జరుగుతున్నాయి. కల్లు విక్రయించదు అనే వార్త కథనాలు రావడంతో అయ్యో రామచంద్ర అంటూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్

● మోహన్, విద్యుత్ అధికారి, జుక్కల్



ప్రశ్న: జుక్కల్ మండలంలో వ్యవసాయ మోటార్లు ఎన్ని ఉన్నాయి?

జవాబు : మూడు వేల వ్యవసాయ మోటార్లు ఉన్నాయి. వాటికి ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తుంది.

ప్ర: వ్యవసాయ మోటార్లకు ఎన్ని గంటలు కరెంట్ సరఫరా చేస్తున్నారు?

జ: రాత్రి 12 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు కరెంట్ సరఫరా చేస్తున్నాం. రైతులు పుష్కలంగా పంటలు పండించుకుంటున్నారు.

ప్ర: జుక్కల్ మండలంలో కొత్త సబ్ స్టేషన్‌లకు ప్రతిపాదనలు పంపారా?

జ: మండలంలో కొత్త సబ్‌స్టేషన్ కోసం పెద్ద ఎడ్గి గ్రామంలో ఏర్పాటు చేసే విధంగా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం.

ప్ర: మండలంలో కరెంట్ సబ్‌స్టేషన్లు ఎన్ని గ్రామాల్లో ఉన్నాయి?

జ: కల్లాలి, జుక్కల్ మండల కేంద్రంలో సబ్ స్టేషన్‌లో ఉన్నాయి.

ప్ర: కేటగిరి-1 కరెంట్ కనెక్షన్ పొందిన వారికి కరెంట్ సరఫరా నిరంతరం చేస్తున్నారా?

జ: జుక్కల్ మండలంలో వివిధ గ్రామాల్లో ఇంటి కోసం కేటగిరి ఒక మీటర్ తీసుకున్న వారికి కరెంట్ సరఫరా నిరంతరం సరఫరా ఉంటుంది.

ప్ర: జుక్కల్ మండలంలో వివిధ గ్రామాల ప్రజలకు కరెంట్ సమస్యపై ఏ విధంగా పరిష్కరిస్తున్నారు?

జ: జుక్కల్ మండలంలో కరెంట్ సమస్యలుంటే వాటిని గుర్తించి గ్రామాల్లో పర్యటించి లైన్‌మెన్‌ల ద్వారా కరెంట్ సమస్యలు పరిష్కరిస్తున్నాం.

● (జుక్కల్, ఆంధ్రజ్యోతి)

రైతుల మేలు కోరేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి

ఆర్మూర్ టౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ప్రతీ రైతు మేలు కోరేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని రాష్ట్ర సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్‌రెడ్డి అన్నారు, శుక్రవారం పట్టణంలోని రైతు జేఏసీ ఆధ్వర్యంలో రైతాంగా పోరాటగళం పాట విడుదల కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా రైతులు పోరాటం చేసి పోలీస్ దెబ్బలను ఓర్చుకుని అక్రమ కేసులు, జైలు జీవితాలను ఎదురించి ఎర్రజొన్నల మద్దతు ధర, పసుపు బోర్డు సాధనకై పోరాటాలు చేశారని అన్నారు. దేశవ్యాప్తంగా ఆర్మూర్ వైపు చూసేలా ఉద్యమాన్ని ఉధృతం చేసి కష్టనష్టాల్లో భరించి అన్ని పార్టీలు తమ జెండాలను, ఎజెండాలను పక్కకు పెట్టి ఏకతాటి పైకి వచ్చి ఉద్యమాల్లో నడిచారని అప్పటి పోరాటంలో గుర్తు చేశారు. కామ్రెడ్ సుమన్ తన మదిలోని భావాలను రైతాంగ పోరాటాల గుర్తులను రచన రూపంలో పాటగ మలచడం అభినందనీయమన్నారు. అనంతరం రైతు జేఏసీ కన్వీనర్ వి.ప్రభాకర్ మాట్లాడుతూ రైతులపై గత ప్రభుత్వం అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేసే విధంగా అన్వేష్‌రెడ్డి చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు జేఏసీ కన్వీనర్ ఇట్టడి లింగారెడ్డి, నాయకులు మంథని గంగారాం, బి.దేవరాం, డి.కిషన్, ఆకుల గంగారాం, రాజన్న, జగిత్యాల రైతు ఐక్యవేదిక నాయకులు తిరుపతిరెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నరేందర్, భరత్, దుర్గప్రసాద్, రాజారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నేటి పాదయాత్రకు భారీగా తరలిరావాలి

నేడు ఆలూర్ నుండి ఆర్మూర్ వరకు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ చేస్తున్న పాదయాత్రకు ఉమ్మడి జిల్లా రైతులు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు సంక్షేమాన్ని నిరుపేదలకు, ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్న పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లేందుకు ప్రజలతో మమేకమై ప్రజల అభిప్రాయాలను పాదయాత్రలో నేరుగా తెలుసుకుంటారని ఆయన తెలిపారు. పాదయాత్రలో పంచాయితీ రాజ్ శాఖ మంత్రి , జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యేయలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, కార్పోరేషన్ చైర్మన్‌లు పాల్గొంటారని తెలిపారు.


సీడీని ఆవిష్కరిస్తున్న అన్వేష్‌రెడ్డి, రైతు జేఏసీ నాయకులు

కామారెడ్డి జిల్లాలో టీడీపీని బలోపేతం చేస్తాం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తాం
- పార్టీ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు పైడి గోపాల్‌రెడ్డి


మాట్లాడుతున్న జహీరాబాద్ టీడీపీ అధ్యక్షుడు పైడి గోపాల్‌రెడ్డి

నాగిరెడ్డిపేట, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): కామారెడ్డి జి ల్లాలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తామని, రాను న్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చే స్తుందని జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పైడి గోపాల్ రెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసిన సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి స్వర్గీ య ఎన్టీ రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి ప్రజల్లో రాజకీయ చైత న్యం తెచ్చారని, తెలుగుదేశం పార్టీ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపారని తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటికీ ప్రజల గుండెల్లో అలాగే భద్రంగా ఉందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు గ్రామ గ్రామాన ఉన్నారని ఆయన తెలిపారు. పార్టీ అధిష్టానం మేరకు జి ల్లాలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి తగు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల వారీగా పార్టీ కార్యవర్గా న్ని ఎంపిక చేస్తున్నట్టు ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటికే పలు మండలాల్లో తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్టు ఆయన తెలిపారు. రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో జిల్లాలో తెలుగుదేశం పార్టీ అ న్ని స్థానాల్లో తమ అభ్యర్థులు ఎన్నికల్లో పోటీ చేయనున్నట్టు ఆయన తెలిపారు. గతంలో లాగే ప్రజలు తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడానికి ప్రతిఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కార్యదర్శి దివిటి రాజ్ దాస్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి జగ్గి జయరాజ్, ఎల్లారెడ్డి నియోజకవర్గం పరిశీలకులు కమ్మరి రాజు, నూతనంగా ఎంపికైన మండల టిడిపి అధ్యక్షుడు రా మకృష్ణ, ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్ గౌడ్, కోశాధికారి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన గురుకుల విద్యార్థులు


ఎంపికైన విద్యార్థులకు అభినందించిన గురుకుల పాఠశాల బృందం

మద్నూర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మద్నూరు తెలంగాణ గురుకుల బాలుర విద్యాలయం, జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నందాల గంగాకిశోర్, పీఈటీ జాదవ్ గణేశ్ తెలిపారు. కామారెడ్డి అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతకం సాధించిన చవాన్ అరవింద్ ఎంపీసీ ప్రథమ సంవత్సరం వంద మీటర్ల పరుగు పందెంనకు, గోతి జగదీశ్, 9 వ తరగతి 600 మీటర్ల పరుగు పందెమునకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 3, 4వ తేదీల్లో హన్మకొండ, జేయస్ యస్ స్టేడియంలో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని వెల్లడించారు. ఎంపికైనా విద్యార్థులను రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ సుమన్, ప్రముఖ పద్యకవి డా బి. వెంకట్, పీడీ నాగరాజు, ఉపాధ్యాయులు వేణుగోపాల్, రాము, గంగా ప్రసాద్, అధ్యాపక బృందం అభినందించారు.

సోయాబీన్ పంటపై క్షేత్ర శిక్షణ కార్యక్రమం


రైతులకు సోయాబీన్ పంటపై శిక్షణ ఇస్తున్న ఏరువాక శాస్త్రవేత్త

మద్నూర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : నేషనల్ మిషన్ ఎడిబుల్ ఆయిల్ (ఎన్ఎంఈవో) పథకం కింద డీఎస్‌బీ - 34 రకం సోయాబీన్ విత్తనాలు రైతులకు సరఫరాచేశారు. ఇందులో భాగంగా శుక్రవారం మండలంలోని పెద్ద శక్కర్గ గ్రామంలో క్షేత్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించి రైతులకు సోయాబీన్ పంటల మీద ప్రస్తుత పంట యాజమాన్య పద్ధతులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏరువాక శాస్త్రవేత్త అనిల్ రెడ్డి సోయాబీన్ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సూచించారు. సోయాబీన్ వేసిన పంట పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి, పొగాకు లద్దె పురుగు, పల్లాకు తెగులు గమనించి నివారణ చర్యలు సూచించారు. పొగాకు లద్దె పురుగు నివారణకు 1.65 ఎంఎల్, నివాళ్యురాన్ 5.25 శాతం + ఇమమెక్టిన్ బెంజయోట్ 0. 9 శాతం లేదా 0..3ఎంఎల్ క్లోరాంట్రీనిప్రోల్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని, పల్లాకు తెగులు నివారణకు ఏసిఫేట్ 1.5 గ్రాములేదా అసిటామీప్రైడ్ 0. 3గ్రాము లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాజు, ఎఫ్‌పిఓ చైర్మన్ చాట్ల గోపాల్, శక్కర్గ ఏఈ వో సరోజ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో హెల్త్ క్యాంప్


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): వందరోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి వైద్యులు డాక్టర్ హరికృష్ణ మత్తమాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శరత్ కార్మికులకు ఆరోగ్య కంటి పరీక్షలు నిర్వహించి కావాల్సిన వారికి మందులు అందజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్ బీసీ కాలనీలో ఫ్రై డే డ్రైడే సందర్భంగా పర్యటించి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీవాసులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా మురికి కాలువలపై దోమల నివారణకు మందు పిచికారి చేయించారు. వర్షాకాలంలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాలలో నీటి నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు విద్యాసాగర్, కాలనీవాసులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సిద్ధరామేశ్వర ఆలయ హుండీ లెక్కింపు


భిక్కనూరు సిద్ధరామేశ్వర ఆలయంలో హుండీ లెక్కిస్తున్న దృశ్యం

భిక్కనూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని దక్షిణకాశీగా బాసిల్లుతున్న శ్రీ సి ద్ధరామేశ్వర ఆలయ హుం డీని శుక్రవారం దేవాదాయ శాఖ అధికారిణీ కమల స మక్షంలో సిబ్బంది లెక్కించారు. ఈ సందర్భంగా ఆల య ఈవో శ్రీధర్ మాట్లాడు తూ ఆలయ హుండీని లెక్కించగా రూ.4.20లక్షల అధాయం వచ్చినట్లు తెలిపారు. అంతకుముందుగా శ్రావణ శుక్రవారం సందర్భంగా స్వామివారికి, మాతా భవనేశ్వరీ అమ్మవారికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

భూ ఆక్రమణకు గురవుతున్న పాంగ్రా వాగు


పాంగ్రా వాగు


వాగుకు ఆనుకుని జరుగుతున్న నిర్మాణ పనులు

- యథేచ్ఛగా కబ్జా చేస్తున్నా పట్టించుకోని అధికారులు
- మాకు సంబంధం లేదంటున్న ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు

మోపాల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ నగర సమీపంలో ఉన్న పాంగ్రా వాగును లక్షల రూపాయల విలువ చేసే భూమిని కళ్లముందే కబ్జా చేస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారని ఆ ప్రాంత చుట్టుపక్కల వాసులు ఆరోపిస్తున్నారు. భూముల ధరలు కోట్లకు పడగలెత్తడంతో ప్రభుత్వ స్థలాలతో పాటు వాగులు, వంకలను సైతం కొందరు కబ్జా చేసుకుంటూ నిర్మాణ పనులు చేపడుతున్నారు. అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. వర్షాకాలంలో ఈ వాగు పొంగిపొర్లుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ దారిగుండానే అధికారులు, ప్రజాప్రతినిధులు వస్తూపోతుంటారు. రోడ్డుకు ఇరువైపులా కాలువ ఉన్న విషయం అందరికి తెలిసిందే. కొన్నేళ్ల క్రితం బోర్గాం (పి) బ్రిడ్జి వాగు వరదలతో కొట్టుకుపోయి కూలిపోయింది. వెంటనే సంబంధిత అధికారులు కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. వర్షం నీరు మంచిప్ప, కులాస్‌పూర్ చెరువుల మీదుగా బోర్గం, పాంగ్రా గ్రామాల వరకు కాలువ ద్వారా నీరు వస్తుంది. ఇక్కడి నుంచి ముబారక్‌నగర్, కాలూర్, కొండూర్ మీదుగా ఆ ప్రాంత గ్రామాలకు వరద నీరు చేరుకుంటుందని ఆ ప్రాంత వాసులు తెలిపారు. ఈ కాలువను ఆనుకుని అనేక మంది భూ ఆక్రమణ చేసుకుంటూ ఇళ్ల నిర్మాణాన్ని చేపడుతున్నారు. మరికొందరు ప్రహరీలను నిర్మించుకుంటున్నారు. కోట్ల రూపాయల విలువ చేసే భూమి కబ్జాకు గురవుతున్నా సంబంధిత అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆ ప్రాంతవాసులు మండిపడుతున్నారు. భూమిని కబ్జా చేసుకుంటున్నవారు ఉన్నతాధికారులను, నాయకులకు మచ్చికచేసుకుని ఇటువైపు వారిని రానివ్వకుండా చూసుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి. కాలువకు ఇరువైపులా ప్రహరీ నిర్మాణాలు జరుగుతున్నాయని ఆంధ్రజ్యోతి ఇరిగేషన్ అధికారులను సంప్రదించగా తమకు సంబంధం లేదని ఇది రెవెన్యూ అధికారుల అడగాలని చెప్పగా, రెవెన్యూ అధికారులను సైతం సంప్రదిస్తే వారు కూడా తమకు సంబంధం లేదని, ఇరిగేషన్ పరిధిలోకే వస్తుందని చెప్పడం ఆశ్చర్యపరిచింది. రెండు శాఖల అధికారులే ఈ విధంగా ప్రవర్తించడంతో కబ్జాదారులకు అడ్డులేకుండా పోతుందని ఆ ప్రాంత వాసులు వా పోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పాంగ్రవాగును సందర్శించి వాగు కబ్జాకు గురికాకుండా చూడాలని కోరుతున్నారు.

ఆందోళనకు సిద్ధమవుతున్న స్థానికులు

పాంగ్ర వాగు కబ్జాకు గురవడంతో ఈ ప్రాంతంలో నివసిస్తున్న నిరుపేద ప్రజలు ఆందోళన చేయడానికి సిద్ధమవుతున్నారు. జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. వాగు కబ్జాకు గురవడంతో నిరుపేదల గుడిసెలు, ఇళ్లు పూర్తిగా నీటితో జలమయం అవుతాయని ఈ ప్రాంత ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వాగు ప్రాంతాన్ని సందర్శించి కబ్జాకు గురవుతున్న భూమిని కాపాడాలని కోరుతున్నారు.

వాగు కబ్జాకు గురికాకుండా చూడాలి

(ప్రమోద్, మాజీ కార్పొరేటర్)



పాంగ్ర వాగుకు ఇరువైపులా కబ్జా చేస్తున్నారు. గతంలో స్థానికులు తన దృష్టికి తీసుకురాగా ఈ విషయాన్ని కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి పట్టించు కోలేదు. సంబంధిత అధికారులు స్పందించి కబ్జా అయిన భూమిని కాపాడాల్సిన బాధ్యత వారిపై ఉంది. భూముల ధరలు ఆకాశాన్ని అంటడంతో ప్రభుత్వ స్థలాలపై కబ్జాదారుల కన్నుపడింది. నగరానికి అనుకుని ఉన్న ప్రాంగా వాగుపై నుంచే అనేకమంది వస్తూపోతుంటారు. అధికారులు ఇటువైపు కన్నెత్తి చూడకపోవడంతో కబ్జాదారుల ఆగడాలు పెరిగిపోతున్నాయి.


పాతూర్‌లో ఎస్ఎస్ 35 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించిన దృశ్యం

గద్దెపై ఎస్ఎస్ 35 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ బిగింపు

నందిపేట, ఆగస్టు1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని పాతూర్‌లో ఉన్న గద్దెలపై ఎస్ఎస్ 35, 36 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లను గురువారం ట్రాన్స్‌కో అధికారులు బిగించారు. గద్దెలు నిర్మించి రెండు నెలలుగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌లను బిగించకపోవడంతో ఆంధ్రజ్యోతి ఈ నెల 30 'ట్రాన్స్ కో.. జర దేఖో' అనే శీర్షికన వార్తా కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన విద్యుత్ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లు క్రేన్ సాయంతో ట్రాన్స్ పార్మర్‌లను గద్దెలపై నిలిపారు. అంతేకాకుండా చుట్టు ప్రక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. పరిధి రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

బరంగ్ఎడ్గి సెక్రెటరీపై చర్యలు తీసుకోండి

బీర్కూర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బరంగ్ఎడ్గి గ్రామపంచాయతీ సెక్రెటరీ గురునాథ్‌పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం బీర్కూర్ తహసీల్దార్ భుజంగరావుకు పంచాయతీ సెక్రెటరీపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బరంగ్ఎడ్గి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తరేషన్ కార్డులను మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గంగొండ, హన్మాండ్లు, అమృత్ తదితరులు పాల్గొన్నారు.

దశల వారీగా ఇళ్ల నిర్మాణ బిల్లులు చెల్లిస్తాం



ఇళ్లనిర్మాణ పనులు పరిశీలిస్తున్న అధికారి

బీర్కూర్/రాజంపేట/మద్నూర్/గాంధారి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): దశల వారీగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల బిల్లులు అందిస్తామని మండల ప్రత్యేకాధికారి అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన ఎంపీడీవో మహబూబ్‌తో కలిసి బీర్కూర్, కిష్టాపూర్ గ్రామాలలో పర్యటించారు. ఇందిరమ్మ ఇళ్లనిర్మాణ పనులను పరిశీలించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ రఘు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాములు, హౌసింగ్ ఏఈ హన్మంతు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

● రాజంపేట : మండలంలోని కొండాపూర్‌లో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్లను ఎంపీడీవో బాలకృష్ణ పరిశీలించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించే ఇళ్లను నాణ్యతతో నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. కార్యక్రమంలో హౌజింగ్ ఏఈ రాము, పంచాయతీ కార్యదర్శి శ్రీజ, సీసీ బాగయ్య, ఏఎన్ఎం అలేఖ్య పాల్గొన్నారు.

● మద్నూర్: ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు ఐదు లక్షలలో ఇంటి నిర్మాణం చేపట్టే విధంగా అవగాహన కల్పించడానికి నమూనా ఇంటిని నిర్మిస్తున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ప్రభుత్వం అందిస్తుందని ప్రజలకు అవగాహన కల్పించడానికి నమూనా ఇంటి నిర్మాణం చేపట్టినట్లు ఎంపీడీవో తెలిపారు. ఉమ్మడి మద్నూర్ మండలంలో ఇప్పటి వరకు 318 ఇండ్లు ప్రోగ్రెస్‌లో ఉన్నాయని, 140 ఇండ్లు బేసిమెంట్ వేశారని. హౌసింగ్ శాఖ అధికారులు వెల్లడించారు.

● గాంధారి : మండలంలోని గండిపేట్ తండాలో ఆర్‌వో ఎఫ్ఆర్ ఇందిరమ్మ ఇళ్లను శుక్రవారం ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా గండిపేట్ తండాలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని చేపట్టారు. హేమ్లానాయక్ తండాలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. అనంతరం మడుగుతాండాలో ఆర్‌వోఎఫ్ఆర్ ఇండ్లను పరిశీలించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, ఎఫ్ఆర్వో హేమచందన, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

'మహనీయుల సేవలు మరవద్దు'

మద్నూర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో దళిత సాహిత్య వైతాళికుడు అన్నా బహుసాటి జయంతిని బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని సోనాల చౌరస్తా వద్ద గల అన్న బాహురా సాటి విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ మహనీయుల సేవలు మరవద్దన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు తుకారాం, బీజేపీ జిల్లా కార్యదర్శి కృష్ణ పటేల్, నాయకులు యాదవరావు, శివాజీ, సంతోష్, సుభాష్, అజయ్ పాల్గొన్నారు.

లింగంపేట ఏపీఎంగా వినోద్‌కుమార్

లింగంపేట, అగస్ట్ 1 (ఆంధ్రజ్యోతి) : మండల ఐకేపీ ఏపీఎంగా వినోద్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. లింగంపేట ఏపీఎంగా బాధ్యతలు నిర్వహించిన శ్రీనివాస్ బదిలీపై సదాశివనగర్‌కు వెళ్లగా ఆయన స్థానంలో నిజామాబాద్ జిల్లా బోధన్ రూరల్ నుంచి లింగంపేటకు బదిలీపై వచ్చినట్లు తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేత



క్రీడా సామగ్రిని అందజేస్తున్న దృశ్యం

సదాశివనగర్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మారావుపేట్ గ్రామ ఉన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన నామాల కిషన్ సుమారు 5వేల విలువ కలిగిన క్రీడా సామగ్రిని విద్యార్థుల సౌకర్యార్థం అందజేశారు. ఈ సందర్భంగా నామాట కిషన్ మాట్లాడుతూ చదువుతో పాటుగా క్రీడలు ఉల్లాసాన్ని కలిగిస్తాయని, శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం కలిస్తేనే విద్యార్థి పరిపూర్ణవంతుడు అవుతాడన్నారు. ఆటల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు దీకొండ సంతోష్, ఉపాధ్యాయ బృందం నరేందర్, చిన్నయ్య, రాజు, స్వామి, కృష్ణాకర్, విజయశ్రీ, అన్వర్ పాల్గొన్నారు.

మున్నూరుకాపు సంఘం కార్యవర్గం

దోమకొండ, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని గొట్టిముక్కుల మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా సభ్యులు శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ముదాం శివశంకర్, ఉపాధ్యక్షులుగా ముదాంలింగం, ప్రధాన కార్యదర్శిగా ముదాం నాగయ్య, కోశాధికారి ఆకుల నర్సింలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

మాజీసర్పంచ్‌కు పరామర్శ

భిక్కనూరు ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని కాచాపూర్ గ్రామ మాజీసర్పంచ్ బైండ్ల భూపతి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స తీసుకున్నాడు. విషయం తెలుసుకున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి ఆయనను పరామర్శించారు. ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యంపై దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోగరి సుదర్శన్, నాయకులు గాల్‌రెడ్డి, అమరసేనారెడ్డి, రామచంద్రారెడ్డి, వెంకటస్వామి, లింగం, శంకర్ పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత



లబ్ధిదారులకు చెక్కులు అందచేస్తున్న దృశ్యం

తాడ్వాయి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండలానికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను శుక్రవారం పంపిణీ చేసినట్లు మండల అధ్యక్షుడు జూకంటి వెంకట్‌రెడ్డి, ఎస్సీ సెల్ ఎల్లారెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు గైనిశివాజీలు తెలిపారు. సుమారు మండలానికి 30 కల్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి నాయకులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

● బాన్సువాడ సబ్‌కలెక్టర్ కిరణ్మయి



మొక్కలు నాటుతున్న సబ్‌కలెక్టర్ కిరణ్మయి

బాన్సువాడటౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని సబ్‌కలెక్టర్ కిరణ్మయి అన్నారు. శుక్రవారం వనమహోత్సవంలో భాగంగా కార్యాలయం వద్ద ఆమె మొక్కలు నాటారు. ఆ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీఒక్కరూ తమవంతు బాధ్యతగా ఇంటి పరిసరాలలో మొక్కలు నాటాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్‌కమిషనర్ శ్రీహరిరాజు, అధికారులున్నారు.

భోజన ఏజెన్సీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రభుత్వం మధ్యాహ్నభోజన ఏజెన్సీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కార్మికులు సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహారదీక్ష చేపట్టారు. ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దుబాస్‌రాములు, ఎండీఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు చక్రపాణిలు దీక్ష శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభు త్వం భోజన కార్మికులకు అందించాల్సిన బకాయిలు చెల్లించాలని, కోడిగుడ్లను సరఫరా చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ , ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 10 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించపోతే సమ్మె చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సోఫియా, భాషా మియా , బాలరాజు , సంగీత , సరళ , స్వరూప ఉన్నారు.

ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎల్లారెడ్డి./నాగిరెడ్డిపేట/ఎల్లారెడ్డిరూరల్/సదాశివనగర్/రాజంపేట, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం పట్టణ కేంద్రంలోని కస్తూ ర్బా గాంధీ బాలికల పాఠశాలలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ మా రెడ్డి రజి త వెంకట్‌రాంరెడ్డి విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. అంతకుముందు కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే నివాసం వద్ద ఎమ్మెల్యేను సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ఎల్లారెడ్డి నీలకంఠేశ్వర ఆలయంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి, అనంతరం బస్టాండ్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు వినోద్ గౌడ్, మాజీ మున్సిపల్ ఛైర్మన్‌లు సత్యనారాయణ, పద్మ శ్రీకాంత్, విద్యాసాగర్, నునుగొండ శ్రీనివాస్, విద్యాసాగర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సంతోష్ నాయక్, గౌలపల్లి మల్లేష్, నీలకంఠం, బెస్త మహేష్, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేట : మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో నాయకులు కేక్‌కట్ చేసి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ గౌడ్, తాండూర్ సొసైటీ అధ్యక్షుడు గంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రాంచంద్రారెడ్డి, కిష్టయ్య, ఇమామ్, షాహిద్ పాష , బాల్ రెడ్డి, పర్వత్ రావు, శివకుమార్, వెంకయ్య, ఫారూక్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డి రూరల్ : మండల పరిధిలోని తిమ్మాపూర్ గ్రామ తండాకు చెందిన యూత్‌కాంగ్రెస్ నాయకుడు రవి ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి మృతిచెందగా శుక్రవారం ఎమ్మెల్యే మదన్ మోహన్‌రావు జన్మదినం సందర్భంగా బాధితుడి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేసినట్లు ఎల్లారెడ్డి యూత్‌కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్, కిరణ్, సిద్ధూ, శ్రీనివాస్, ప్రకాష్, శ్రీను, భాగేష్, షైమద్, మహిపాల్, కైలాష్, రాజేందర్, అనీల్ పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండల కేంద్రంలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాలభైరవస్వామి ఆలయంలో పూజల అనంతరం సదాశివనగర్ ఆర్యవైశ్య కల్యాణ మండపానికి చేరుకున్న ఎమ్మెల్యేకు పార్టీ కార్యకర్తలు, నాయకులు ఘనస్వాగతం పలికారు. పుట్టినరోజు సందర్భంగా ముందుగా కేక్‌కట్ చేసి ఎమ్మెల్యే పార్టీ అధ్యక్షుడికి తినిపించారు. అనంతరం పెద్దఎత్తున రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జూకంటి గంగారెడ్డి, ఏఎంసీ ఛైర్మన్ సాంగ్యానాయక్, మాజీ వైస్‌ఎంపీపీ గాదారి శ్రీనివాస్‌రెడ్డి, సీడీసీ ఛైర్మన్, జిల్లా నాయకులు లింగాగౌడ్, సంపత్‌గౌడ్, భూంరెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజేందర్, అశోక్‌రావు, సాదక్ అలీ, తదితరులు పాల్గొన్నారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆశ్రమంలో భోజన సదుపాయాలు పరిశీలించారు. కార్యక్రమంలో ఆల్‌ఇండియా బంజారా సేవాసంఘం నాయకులున్నారు.

రాజంపేట : మండలంలోని ఆర్గొండలో శుక్రవారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రణీత్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా విద్యార్థులకు డైరీలు, పండ్ల పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు సల్మాన్, గ్రామ అధ్యక్షుడు విజయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



సదాశివనగర్‌లో కార్యకర్తలకు కేక్ తినిపిస్తున్న ఎమ్మెల్యే



డ్రైడే‌ఫ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న కమిషనర్ శ్రీహరిరాజు

వ్యాధులు రాకుండా జాగ్రత్తలు పాటించాలి

బాన్సువాడటౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ శ్రీహరిరాజు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తడిచెత్త, పొడిచెత్త వేరు చేయాలని , నీరు నిల్వకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల లార్వా నివారణకు స్ప్రే చేయించారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లింగమేశ్వర్ తదితరులున్నారు.

పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

మద్నూర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం ఎదుట మధ్యాహ్నభోజన ఏజెన్సీ కార్మికులు ధర్నా నిర్వహించి కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు సురేష్ గొండ మాట్లాడుతూ మండలంలోని వివిధ పాఠశాలలలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని. మరి ముఖ్యంగా. 9 నెలల నుంచి కోడిగుడ్ల బిల్లులు, ఐదు నెలల పెండింగ్ వేతనాలు, కూరగాయల బిల్లులు, ఇతర కిరాణా సామగ్రి బిల్లులు లేక కార్మికులు. కిరాణాషాప్ యజమాన్యం దగ్గర ఉద్దెర సామాన్ల కోసం తమ దగ్గర ఉన్న బంగారం, పుస్తెలతాడులు. కొన్నిచోట్ల తాకట్టు పెట్టి వడ్డీ కింద కిరాణా సామాన్లు తెచ్చి తమ గ్రామాల్లో ఉన్న పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు మంచి భోజనాలు అందిస్తూ సేవలు చేస్తున్న వీరికి నెలల తరబడి. బిల్లులు ఇవాక. వేతనాలు రాక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, వారికి బిల్లులు చెల్లించి ఆదుకోవాలని కోరారు.

పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహన



పరిశీలిస్తున్న అధికారులు

రాజంపేట, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంతో పాటు శివాయిపల్లి గ్రామంలో శుక్రవారం డ్రైడేడ్రైడే కార్యక్రమాన్ని హెల్త్ సూపర్ మహ్మద్ మంజూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షాకాలం సీజన్‌లో వచ్చే వ్యాధుల పై ఇంటింటికి తిరుగుతూ వివరించారు. పరిసరాల పరిశుభ్రతను దోమల నివారణ పై పలు జాగ్రతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్, ఏఎన్ఎం గంగమణి, చాంద్ బీబీ, నాగలక్ష్మీ, అంగన్‌వాడి, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

జనహిత పాదయాత్రలో మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్



మీనాక్షి నటరాజన్‌తో మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్

కామారెడ్డిటౌన్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జనహిత పాదయాత్రను వికారాబాద్ జిల్లాలోని పరిగి నియోజకవర్గంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షినటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో కలిసి మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొని మీనాక్షి నటరాజన్‌తో కలిసి మొక్కలు నాటారు.

గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టిన సిబ్బంది

ఎల్లారెడ్డి రూరల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఎల్లారెడ్డి మండల పరిధిలోని అడవిలింగాల గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామవీధుల్లో రోడ్లకు ఇరువైపుల పెరిగిన గడ్డి, పొదలను తొలగించడానికి గడ్డి మందు పిచికారి చేయించి మురికికాలువలను, వీధులను శుభ్రం చేయించి పారిశుద్ధ్య పనులు చేయించినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి శంకరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన ముసురు వాన కారణంగా కొంతమేర పారిశుద్ధ్య పనులకు ఆటంకం కలిగిందని, ఎప్పటికప్పుడు గ్రామంలో సేవలు అందించడానికి కృషిచేస్తామన్నారు. పారిశుద్ధ్య పనులు చేపట్టిన అనంతరం గ్రామంలో దోమల, పాముల బెడద తగ్గుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆంధ్రజ్యోతికి, గ్రామ పంచాయతీ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



అడవి లింగాలలో పనులు చేస్తున్న సిబ్బంది

తల్లిపాలు అమృతంతో సమానం



అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్

పెద్దకొడప్‌గల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): పుట్టిన బిడ్డకు తల్లిపాలు అరగంటలో శిశువుకు తాగిస్తే వాటిని ముర్రపాలంటారని, అవి అమృతంతో సమానమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నసీమా పేర్కొన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని మండలంలోని వడ్లం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన తల్లుల అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా నసీమా మాట్లాడుతూ పుట్టిన శిశువులకు కొన్నినెలలు కాగానే తల్లులు ప్రొటీన్లతో కూడిన ఆహారమంటూ ఇతరపదార్థాలను అందిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎంగా సాయిలు బాధ్యతల స్వీకరణ

భిక్కనూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మండల ఏపీఎంగా సాయిలు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో మహిళా సంఘాల అభివృద్ధికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన సాయిలును, భిక్కనూరు నుంచి దోమకొండకు బదిలీపై వెళ్లిన శ్రీనివాస్‌ను సమాఖ్య ప్రతినిధులు శాలువతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.



ఏపీఎంను సన్మానిస్తున్న దృశ్యం

లయన్స్‌క్లబ్‌లో డెడ్‌బాడీ ఫ్రీజర్‌లు

బాన్సువాడటౌన్ , ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని లయన్స్‌క్లబ్‌లో రెండు డెడ్‌బాడీ ఫ్రీజర్‌లను అందుబాటులో ఉంచినట్లు అధ్యక్షుడు బెజుగం వెంకటరమణ తెలిపారు. శుక్రవారం లయన్స్‌క్లబ్ భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజసేవలో భాగంగా ఫ్రీజర్‌లను ప్రజలకు అందుబాటులో ఉంచామన్నారు. అంత్యక్రియలు ఆలస్యంగా జరిగితే రెండురోజులు పాటు మృతదేహాన్ని డెడ్‌బాడీ ఫ్రీజర్‌లో ఉంచవచ్చన్నారు. ప్రజలు మరింత సమాచారం కోసం కార్యాలయంలో సం ప్రదించాలని కోరారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

నసురుల్లాబాద్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనోత్సవంలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఏఈఓ గ్రీష్మ అన్నారు. శుక్రవారం మండలంలోని మిర్జాపూర్ రైతు వేదిక ఆవరణలో ఆమె మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదు, మొక్కలను సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు.. ఆమె వెంట ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్తులు, రైతులు తదితరులు ఉన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న దృశ్యం

దోమకొండ, ఆగష్టు 01(ఆంధ్రజ్యోతి): మండలంలోని అంబర్‌పేట్ గ్రామంలో లబ్ధిదారుడికి మంజూరైనా సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కును కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, మాజీ జడ్పీటీసీ తిరుమలగౌడ్, పల్లె రామస్వామిగౌడ్, సీతారాం మధు, ఆశబోయిన శ్రీను, గ్రామ అధ్యక్షుడు ఈశ్వర్‌గౌడ్, రాజాం, వినీత్, రాజయ్య, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌డీ పట్టా పొందడం అభినందనీయం



పట్టా పొందిన వారికి సన్మానం చేస్తున్న నాయకులు

మద్నూర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : మండల విద్యార్థులు డా.సత్పాల్ దేవదాస్,డా. దానేవార్ గంగాధర్‌లు అర్థశాస్త్ర విభాగంలో పి.హెచ్.డి పట్టా పొందినందుకు శుక్రవారం తపస్ ఉపాధ్యాయ సంఘం మద్నూర్ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఉర్దూ హైస్కూల్‌లో సన్మానించారు. ఈ సందర్భంగా తపస్ మండల అధ్యక్షులు పండర్నాథ్, జనరల్ సెక్రెటరీ అజిత్ పవర్ మాట్లాడు తూ మారుమూల గ్రామాల నుంచి ఉన్నత విద్య కో సం వెళ్లి ఉన్నత చదువులు చదివి అర్థశాస్త్ర విభాగంలో పి.హెచ్.డి పట్టా పొందడం మద్నూరు మండల కేంద్రానికి గర్వకారణమని కొనియాడారు. తపస్ జిల్లా నాయకులు రచ్చ శివకాంత్ మాట్లాడుతూ ప్రాథమిక విద్య ఇక్కడ పూర్తి చేసి ఉన్నతవిద్యావంతులు కావడం సంతోషకరంగా ఉందని, శిష్యులు డాక్టరేట్ సాధించడం ఆనందకరమన్నారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నాంపల్లి మల్లేశం, టీచర్స్ షాహిని బేగం, షాహిని ఫాతిమా, నవీద్ నస్రీన్ తపస్ నాయకులు గోజే సంజీవ్ పాల్గొన్నారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్	-	సార్ మేడమ్
ప్రియా 70	-	హరిహర వీరమల్లు
ప్రియా 35	-	మహావతర్ నరసింహ

బాన్సువాడ

మహేశ్వరి	-	కింగ్‌డమ్
వెంకటేశ్వర	-	కొత్తపల్లిలో ఒకప్పుడు

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	120	140	170
వెన్‌కాబ్(కిలో)	:	130	160	190

